



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

గురువారం 1-1-2026 పేజీలు : 7


# అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

**సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31 ( ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.




**- కొత్త సంవత్సరం.. కోటి ఆశలు - జోరందుకున్న మద్యం, మాంసం విక్రయాలు**

**- కేక్‌లకు భలే గిరాకీ - ఆనందోత్సవాల్లో మునిగి తేలిన యువత - మార్కెట్‌లో న్యూ ఇయర్ సందడి**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబరు 31 :** కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో జిల్లా వాసులు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు పట్టణంతో పాటు జిల్లావ్యాప్తంగా యువత కేరింతలతో హంగామా చేశారు. తమ ఆశలు ఫలించాలని, కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. ఈ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని రైతులు, వ్యాపారాలు వ ృద్ధి చెందాలని వ్యాపార వర్గాలు, వేతనాలు పెరగాలని ఉద్యోగులు, పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, ప్రజల్లో తమ పలుకుబడి పెరగాలని రాజకీయ నాయకులు.. ఇలా ఎవరికి వారు తమ ఆశలు. ఆశయాలు నెవరేరాలని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

**2025కు వీడ్కోలు..**

అనంత విశ్వంలో కాలచక్రపు పొత్తిళ్లోకి 2025 సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి చేదుగుర్తులను మనకు వదిలి మరలిపోయింది. ఆనందోత్సహాలను, నూతనోత్తేజాన్ని నింపి కొత్త అనుభూతుల్ని పంచేందుకు 2026 మన ముగింట నిలిచింది. గత చరిత్రతో కూడిన వర్తమాన అంశాల అనుభవాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపంలో అందించేందుకు నూతన సంవత్సరం వచ్చింది. ఈక్రమంలో డిసెంబరు 31ని చిరకాలం గుర్తుండి పోయే ఓ కమ్మని తీపిగుర్తుగా ఘనంగా జరుపుకోవడానికి పట్టణమంతా సిద్ధమైంది. వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడిగా కనిపించింది. రాత్రి 12 గంటల సమయంలో వేడుకలు జరుపుకోవడానికి యువతతో పాటు అన్నివర్గాల ప్రజలు సంసిద్ధులయ్యారు.



# కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం


2లో..


**– ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు**

**– సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్లు- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31( ప్రజాజ్యోతి): రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడమే బీజేపీ ముందున్న లక్ష్యమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు..మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కరీంనగర్ లోని శ్రీధా హెూటల్ లో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో 'మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం' నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు.

# హంసిణి డిజి స్కూల్, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






**వేములవాడ డిసెంబర్, 31:ప్రజ జ్యోతి.**
వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్ మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా చిన్నారులు డాన్సు ప్రోగ్రామ్స్, పాటలు,మిమిక్రీ కార్యక్రమాలతో సందడి చేశారు. పిల్లలఉత్సాహభరిత ప్రదర్శనలుఅందరినీఅలరించాయి.అనంతరంపాఠశాలల కరస్పాండెంట్ నరాల సంతోష్ పిల్లలతో కలిసి కేక్ కట్చేసినూతనసంవత్సరానికి ఆహ్వానంపలికారు. కొత్తసంవత్సరం విద్యార్థులకుమరిన్నివిజయాలుతీసుకురావాలనిఆయనఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోవిద్యార్థులుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్యులు సమయ పాలన పాటించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన.. జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్-31:**వైద్యులు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం (రామగుండం)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వైద్యులు సమయ పాలన పాటిస్తూ విధులకు తప్పకుండా హాజరుకావాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జనరల్ ఆసుపత్రి లోని క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్ లు కృపా బాయి,రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారు

**-సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్లు- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31( ప్రజాజ్యోతి):**
రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరేయడమే బీజేపీ ముందున్న లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు..మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో 'మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం' నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. టిక్కెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావులేదని, సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం బీజేపీ టిక్కెట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. టిక్కెట్ల కోసం తనతోపాటు తన కుటుంబ సభ్యులకు ఫోన్లు కూడా చేయొద్దని, ఎవరైనా ఒత్తిడి తెస్తే వాళ్లకు వచ్చే టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, గెలవలేని పరిస్థితి ఉన్నప్పుడు అర్థం చేసుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. టిక్కెట్లు రాకపోయినా పార్టీ పరంగా, నామినేటెడ్ పోస్టుల పరంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ మంది నామినేటెడ్ పోస్టులు దక్కేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా టిక్కెట్ల కోసం, ఇతరత్రా విషయాల్లో గొడవలకు దిగే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులను కోరారు. టిక్కెట్లు రాలేదనే కోపంతో పార్టీని వదిలివెళ్లాలనుకునే వారి రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, రాజకీయ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని సూచించారు. తనకు పార్టీ గెలుపు, పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బ్లాక్ మెయిల్ కు బెదిరింపులకు బండి సంజయ్ లొంగే రకం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు గెలుస్తాం-చొప్పదండి ఎమ్మెల్యే, డి సి సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం కరీంనగర్ డి సి సి కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూపదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, నేడు ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి రావడానికి నామోషీగా ఫీల్ అవ్వడం సిగ్గుచేటన్నారు. "ప్రజాస్వామ్యంలో శాసనసభ ఒక దేవాలయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు ఇవ్వాలని కోరినప్పటికీ, కేసీఆర్ కేవలం రెండు నిమిషాలు హాజరు వేసుకుని వెళ్లిపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనం. ఇలాంటి మాజీ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా ఉండరని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్భుతమైన మార్పులు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం విస్మరించిన నియామకాలను చేపట్టి, 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యాన్ని అందజేస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మేడిపల్లి సత్యం విమర్శించారు. "గత ప్రభుత్వ హయాంలో కొండగట్టుకు ఒక్క రూపాయి నిధులు తెచ్చినా నేను రాజకీయాల నుండి తప్పుకుంటాను," అని ఆయన సవాల్ విసిరారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో మాట్లాడి రూ. 36 కోట్ల నిధులు కేటాయించేలా కృషి చేశామని, జనవరి 3న ఆయనతో కలిసి 100 గదుల వసతి గృహానికి శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు.చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక నమూనాగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.నారాయణపూర్ ప్రాజెక్ట్ పెండింగ్ బిల్లుల కోసం రూ. 23 కోట్లు విడుదల చేయించామని, మరో రూ. 20 కోట్లు త్వరలో వస్తాయని చెప్పారు.గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, రామడుగులో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.జె ఎన్ టి యూ ను పూర్తిస్థాయి యూనివర్సిటీగా మారుస్తామని పేర్కొన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో పల్లెలు కాంగ్రెస్ వైపు నిలిచాయని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్తో పాటు జిల్లాలోని మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు.ఈ సమావేశంలో నాయకులు వైద్యులు అంజన్ కుమార్, ఎండి తాజ్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, వెన్నం రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**జగిత్యాల టౌన్, డిసెంబర్ 31,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా.సుధ కల్యాణ్ సౌజన్యం తో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఫ్) వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ బోగ రమేష్ ,స్టేట్ కమిటీ సభ్యులు రఘుపతి,రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు సుధ రాజేందర్, టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం ఎల్ఓసి మంజూరు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట: డిసెంబర్.31(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విప్.వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇలాక పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన శ్రీరాముల ఇషిక పేద కుటుంబానికి వైద్యం నిమిత్తం రూ.5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి)ను ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు .తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడి పరిస్థితిని తెలుసుకొని వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఎల్ఓసి మంజూరుకు చర్యలు తీసుకున్నారు ఎల్ఓసి ద్వారా బాధితుడు ఖరీదైన చికిత్సను ఎలాంటి ఆర్థిక భారంలేకుండా పొందే అవకాశం కలిగిందని.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పేదల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అతికం శ్రీనివాస్ లు ఉన్నారు.



## ప్రెస్ క్లబ్ బాయ్ కుటుంబానికి అండగా బాల్య స్నేహితులు

**రూ.52వేలు అందజేత**

**గోదావరిఖని , డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):** ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరి కుటుంబానికి బాల్య మిత్రులు అండగా నిలిచారు.స్థానిక సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో చదువుకున్న తోటి విద్యార్థులు దస్తగిరి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.విరాళాలు అందించి ఆర్థిక సహాయం అందించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో దస్తగిరి కూతురు పేరు పై చేసిన రూ.52వేల పోస్ట్ ఆఫీస్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను దస్తగిరి కుమారుడు సమీర్ కు అందజేశారు.బాండ్ తో పాటు 50 కిలోల బియ్యం కూడా అందించారు.ఈ కార్యక్రమంలో దస్తగిరి చిన్ననాటి మిత్రులు రాజేశం,రాజేంద్రప్రసాద్,సమ్మిరెడ్డి,రమేష్,అజయ్,శ్రీనివాస్,మల్లేష్,వెంకటరమణ,మంజు,శ్రీలక్ష్మి,రాజమణి పాల్గొన్నారు.



## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**తంగళ్ళపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో గ్రామాలలో అవసరం ఉన్నటువంటి సంఘాల భవన నిర్మాణాలు,రోడ్ల నిర్మాణాలు గ్రామ పంచాయతీల నిర్మాణాలు, స్మశాన వాటికల నిర్మాణాలు, డ్రైనేజీలు ( మోరీలు) నిర్మాణాలు,వంటివే కాకుండా చిన్న పిల్లల చదువుకోసమై అంగన్వాడి సెంటర్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించాలని ముఖ్య ఉద్దేశంతో గ్రామ గ్రామాన అంగన్వాడి సెంటర్ల నిర్మాణం కొరకై నిధులను మంజూరు చేశారు. అందులో భాగంగా అంకిరెడ్డిపల్లె గ్రామంలో నూతనంగా అంగన్వాడి నిర్మాణం కొరకై 12 లక్షల రూపాయల కేంద్ర నిధులను మంజూరు చేయడం జరిగింది. అంకిరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ రాగుల రాజిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిల్ల రమేష్,గ్రామ వార్డు మెంబర్లు సుంకపాక శరత్,సింగిరెడ్డి అనసూయ,చింతల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరుశరాం,భవన నిర్మాణ కాంట్రాక్టర్ గజబింకర్ సంతోష్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ లావణ్య,గ్రామ ప్రజలు సుంకపాక శంకరయ్య,మహంకాళి అంజి,మహంకాళి రవి,మంద చంద్రయ్య, మంద కిషన్,మంద భవాని,మంద లింగయ్య,మంద అంతయ్య,సుంకపక లింగయ్య,రాయినిపట్ల అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్ డిసెంబర్ 31( ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ దినపత్రిక వెలువరించిన 2026 నూతన సంవత్సరపు క్యాలెండర్ ను తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లోని శ్రీ వీరాంజనేయ సహిత భవానీ శంకర ఆలయ సన్నిధిలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి పత్రికలు వారధిగా పని చేయాలని, ఈ దిశగా నవ తెలంగాణ పత్రిక పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం ద్వారా ఈ పత్రిక వాటి పరిష్కారానికి పాటుపడుతోందన్నారు.ప్రజా సమస్యలకు పెద్దపీట వేస్తూ నవ తెలంగాణ పత్రికారంగంలో నవ శకానికి నాందిపలకాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేశ్, నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య-శ్రీనివాసరావు, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, మోరపల్లి రమణారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతి రెడ్డి, ఎస్.కొండల్ రావు, రామిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర వేడుకల్లో భద్రతే ప్రధాన లక్ష్యం

**మత్తు పదార్థాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఉక్కుపాదం**

**డిసెంబర్ 31, జనవరి 1కు కట్టుదిట్టమైన పోలీస్ ఏర్పాట్లు**

**- ఏసీపీ గజి కృష్ణ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలనే లక్ష్యంతో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. డిసెంబర్ 31, జనవరి 1 సందర్భంగా మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ఏసీపీ గజి కృష్ణ స్పష్టం చేశారు.నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.**మత్తులో డ్రైవింగ్‌పై సున్నా సహనం:** నూతన సంవత్సర వేడుకల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని ఏసీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత కఠినంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సుల రద్దుకు కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.**స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక నిఘా:** యువత అధిక వేగంతో వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు.**ప్రతి జంక్షన్ వద్ద పోలీస్ బందోబస్తు:** నగరంలోని ప్రధాన కూడళ్లు, జంక్షన్లు, వాణిజ్య ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ తెలిపారు. ప్రతి వార్డులో నిరంతర పెట్రోలింగ్, ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెంచినట్లు చెప్పారు.**చట్టం అతిక్రమిస్తే చర్యలు తప్పవు:** నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే వాహనాలు సీజ్ చేస్తామని ఏసీపీ గజి కృష్ణ స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.**పోలీసులకు సహకరించాలి:** ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని, నూతన సంవత్సరాన్ని సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.



## ఐడీఎస్ఎంటీ భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి

**నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31( ప్రజాజ్యోతి):** ఐడీఎస్ఎంటీ భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు నగరంలోని అమరవీరుల స్థూపం సమీపంలో గల నగరపాలక సంస్థ ఐడీఎస్ఎంటీ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. ప్రస్తుతం కొనసాగుతున్న భవన అధునీకరణ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల పై అధికారులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఐడీఎస్ఎంటీ భవనం అధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. చివరి దశ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. చేసే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలనిక్యూరింగ్ సక్రమంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంజీవ్ కుమార్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

**సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం**






**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31( ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించు కోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. యూడీఐడీ కార్డుల జారీ, ఇతర అంశాలపై వివరించారు.వీడియో కానారేన్స్ లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పీడీ డీఆర్డీఏ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మా నగర్ గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ



**తంగళ్ళపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సంపూర? సురక్ష కేంద్ర జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి పి హెచ్ సి పద్మ నగర్ గ్రామంలో ఈరోజు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంపులో సుమారుగా 60 నుండి 80 మంది గ్రామ ప్రజలకు బీపీ,షుగరు,హెచ్ఐవి,సిఫిలిస్ హెపటైటిస్ బి,సి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపును మెడికల్ ఆఫీసర్ మరియు ఐ టి సి సి కౌన్సిలర్ గంగాధర్ పర్యవేక్షించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర నిర్మల,గ్రామ పంచాయతీ సెక్రెటరీ,పద్మ నగర్ ఏఎన్ఎం జ్యోతి సంపూర సురక్ష కేంద్ర మేనేజర్ సుష్మా, ఆర్ ఓ డబ్ల్యు లు రమ,అభిరామ్,ఆశా కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శ



**తంగళ్ళపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బుస్స రాజేశం,ఒగ్గు కుంటయ్య లు మరియు రాళ్లపేట గ్రామానికి చెందిన గౌరు శంకర్ లు మ ృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య. అలాగే గత రెండు రోజుల క్రితం వైద్యం వికటించి మ ృతి చెందిన మహమ్మద్ హామీద్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయల ఆర్థిక సాయం కోడి అంతయ్య అందజేశారు. ఈ సందరరేగా నిరుపేద హామీద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కోడి అంతయ్య వెంట తంగళ్ళపల్లి ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డు మెంబర్ తాటికొండ చందు,సాయి తదితరులున్నారు.

# మల్లారం యువకుడుకి గిన్నిస్ వరల్డ్ రికార్డ్




**వేములవాడ డిసెంబర్, 31: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంకు చెందిన సంగం సమిత్ రెడ్డి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సంస్థ నుండి సర్టిఫికెట్ అందుకొన్నాడు. గూగుల్ డెవల్లపర్ సంస్థ నిర్వహించిన అజెంటతన్ పోగ్రాం లో 36గంటలపాటు నిద్రలేకుండా నిరంతరయముగా పనిచేసి 6కొత్త తరహా ఆర్టిపిషియల్ ఇంటిలిజెన్స్ ఏజెంట్స్ ను అభివ ృద్ధి గుర్తింపుచేసినందుకు గుర్తింపుగా వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ మరియు మెడల్ అందుకున్నాడు. తల్లి తండ్రులు మరియు స్నేహితులు,, బంధువులు, మల్లారం గ్రామ ప్రజలు అభినందనలు తెలియ జేశారు.

# సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించండి

**ఆర్జీవన్ జిఎం కు టిఆర్ఎస్ డి వినతి**



**గోదావరిఖని , డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):** సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని సంస్థ ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ కు టిఆర్ఎస్ డి విజ్ఞప్తి చేసింది.బుధవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ జిఎం ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఓసీపీ-5 ప్రాజెక్టు బ్లాస్టింగ్ లతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,బ్లాస్టింగ్ లను నివారించాలని వినతి పత్రం లో కోరారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఓసీపీ5 ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించబడిన డివిజన్లు 10,11,12,13,30,33 డివిజన్లను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు సింగరేణి యాజమాన్యం సరైన మౌలిక వసతులు,సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు.ఈ బ్లాస్టింగ్ ల వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని,నిత్యం ప్రజల నివాస గ ృహాలు పగుళ్లు ఏర్పడి ఇండ్లు కూలుతాయేమోనని భయబ్రాంతులకు గురవుతున్నారని,బ్లాస్టింగ్ లు,లారీల ఓవర్ లోడ్,లారీలపై పరదా వేయకుండా నిత్యం వెళ్లడం వల్ల దుమ్ము,దూళి ఇండ్లలోకి చేరి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని,ఊపిరి తిత్తులు,గుండె వ్యాధుల రోగాల భారిన పడుతూ తీవ్ర అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందని పేర్కొన్నారు.దుమ్ము,దూళి,పొగ,కాలుష్యం వల్ల చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు సైనటిస్,దగ్గులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్ లో రామగుండం నియోజకవర్గ ప్రాంత ప్రజలకు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం పొంచి ఉందని,సింగరేణి యాజమాన్యం ప్రభావిత ఏరియాల్లో ఉచితంగా మెడికల్ క్యాంపులను నిర్వహించాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం ఈ ప్రాంతంలోని ఖాళీ స్థలాల్లో ఆక్సిజన్ విడుదల చేసే చెట్లను పెంచాలని,నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం దురద ృష్టకరమన్నారు.ఇప్పటికైనా ఈ ప్రాంత యువకులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని,ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు,డ్రైన్లు,వీధి లైట్లు,మంచినీటి సౌకర్యం లాంటి వసతులు తక్షణమే కల్పించాలని కోరారు.స్పందించిన జిఎం త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# కృషవేణి స్కూల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వేములవాడ డిసెంబర్, 31 : ప్రజాజ్యోతి:**వేములవాడ పట్టణంలోని క ృషవేణి స్కూల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా డ్యాన్స్ పాటలు, సాంస్క ృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు చేసిన ఉత్సాహభరిత ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం విద్యార్థులకు మరిన్ని విజయాలు, మంచి భవిష్యత్తు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# యూరియా బుకింగ్ యాప్ తో రైతులకు మేలు

**గర్రెపల్లి ప్రాథమిక సహార సంఘంలో ఆకస్మికంగా తనిఖీలు చేసిన జేడీఏ వై. సుచరితం**

**సుల్తానాబాద్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని హైదరాబాద్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి జేడీఏ వై. సుచరిత అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక సహకార సంఘాన్ని ఆమె సందర్శించి, యూరియా బుకింగ్ యాప్ పైలట్ ప్రాజెక్టు అమలు తీరును క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానం, సరఫరా ప్రక్రియ, స్టాక్ అప్‌డేట్లు, రైతులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో వివరంగా చర్చించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి యాప్‌పై వారి అభిప్రాయాలను సేకరించారు. యాప్ వినియోగం వల్ల ఎదురవుతున్న సమస్యలు, సూచనలను కూడా తెలుసుకున్నారు. జేడీఏ వై. సుచరిత మాట్లాడుతూ, గతంలో యూరియా కొరకు రైతులు ఒక మండలం నుంచి మరో మండలానికి తిరగాల్సి వచ్చేదని, ఎక్కడ స్టాక్ ఉందో తెలియక అనవసరంగా సమయం, ఖర్చు వృథా అయ్యేదని తెలిపారు. అయితే ప్రస్తుతం యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఇంటి దగ్గర నుంచే జిల్లా వ్యాప్తంగా ఏ మండలంలో, ఏ డీలర్ షాపు లేదా ఏ సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉందో స్పష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. తమకు సమీపంలోని సొసైటీ లేదా డీలర్ షాపులో యూరియాను ముందుగానే బుక్ చేసుకోవడంతో సరైన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందగలుగుతున్నారని చెప్పారు. ఈ విధానం వల్ల రైతులకు పారదర్శకత పెరిగిందని, యూరియా పంపిణీలో అక్రమాలు తగ్గాయని, సమయం వృథా కాకుండా వ్యవసాయ పనులు సకాలంలో పూర్తి చేసుకునే వెసులుబాటు కలిగిందని ఆమె పేర్కొన్నారు. యూరియా కొరత లేదా ఇతర సమస్యలు ఎదురైతే రైతులు నేరుగా హెల్ప్‌లైన్ నెంబర్ 75699 42652కు ఫోన్ చేసి తమ సమస్యలను నమోదు చేయవచ్చని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, టెక్నికల్ ఏవో అనిత, మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, ఏఈఓ పద్మ, సహకార సంఘ సీఈవో నబీయుద్దీన్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. యూరియా బుకింగ్ యాప్‌ను మరింత విస్తృతంగా అమలు చేసి అన్ని రైతులకు లాభం చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.






# మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలి

**మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**

**జమ్మికుంట, డిసెంబర్31 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో కందికట్ల పద్మ వైష?వి బోటిక్ 2014లో ప్రారంభించి ఈరోజు 12వ వార్షికోత్సవాన్ని న జరిపారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ఎం.డి. ఆయాజ్ హాజరై కేక్ కట్ చేశారు.. ఈ సందర్భంగా కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ... ధర్మారం కు చెందిన కందికట్ల పద్మ మెప్మా, జమ్మికుంట మున్సిపల్ చేయూతతో 5,000 రూపాయలతో మగ్గం వర్క్ ప్రారంభించి నేడు లక్షల రూపాయల ఆర్థిక ఉన్నతి సాధిస్తుందన్నారు. మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, ఎంబ్రాయిడరీ ఫోటో ఫ్రేమ్ ల తయారీతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు కాటన్ క్లాత్ ల పై స్క్రీన్ ప్రింటింగ్ చేయడాన్నీ అభినందించారు. వేలాది మందికి మహిళలకు స్టిచ్చింగ్ మగ్గం వర్క్ లో శిక్షణను అందించనట్లు తెలిపారు. పద్మను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు తాము చేపట్టిన ఉపాధి వ్యాపార రంగాల్లో ఉన్నతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మేప్మా నుంచి జ్యోతి పాల్గొన్నారు..



# ఉద్యోగ జీవితంలో విరమణ తప్పనిసరి

**- పెద్దపల్లి ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పన**

**మంథని, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పన అన్నారు. బుధవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం పదవి విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ సయ్యద్ సలీం 30 సంవత్సరాలకి పైగా ఉపాధ్యాయ, అధ్యాపక జీవితంలో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో నిలవడానికి కారణమయ్యారన్నారు. విధుల్లో అందరితో సరదాగా ఉంటూనే విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిని క్రమశిక్షణలో పెట్టడంలో ముందుండేవారన్నారు. తమతో ఎన్నో ఏళ్ళుగా కలిసి పనిచేసిన సలీం సార్ తమ విధుల నుండి దూరం అవుతున్న బాధ ఎంతో ఉంటుందని ఆయన తన శేష జీవితాన్ని ఆనందోత్సవాలతో కుటుంబంతో గడపాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ స్థాయి నుంచి కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసి నేడు పదవీ విరమణ పొందిన సయ్యద్ సలీం సేవలను కొనియాడారు.




అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఇంటర్మీడియట్ విద్యాధికారి ప్రిన్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మంచిర్యాల ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ రామచంద్ర రెడ్డి, సంజీవయ్య, రవీందర్ రెడ్డి, విశ్వ ప్రసాద్, సుధాకర్, ఉష, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ అంబరీష్, లయాకలీ, పెద్ద సంఖ్యలో పూర్వ, ప్రస్తుత విద్యార్థులతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో భద్రత పై నిఘ చట్టం అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**సీఐ సదన్ కుమార్, ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.**

**చిగురు మామిడి ,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 31,** జనవరి 1నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలనే లక్ష్యంతో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. డిసెంబర్ 31, జనవరి 1 సందర్భంగా మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రాణాలు నష్టపోతాయని అన్నారు. ఈ నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత కఠినంగా నిర్వహించనున్నట్లు సీఐ,ఎస్సై వెల్లడించారు. స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక నిఘా. ఉంటుందని తెలిపారు. యువత అధిక వేగంతో వాహనాలు నడపడం, , హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి. ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా . ఇలాంటి చర్యల వల్ల ఇతరుల ప్రాణాలకు ముప్పు. చట్టం అతిక్రమిస్తే చర్యలు తప్పవు పోలీసులకు సహకరించాలిప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని, నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోవాలని సీఐ,ఎస్సై తెలిపారు . చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సీఐ సదన్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప ృథ్వీధర్ గౌడ్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

**ధర్మారం డిసెంబర్31(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని నాయకంపల్లి తండా గ్రామానికి చెందిన నవనందుల రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన మైనేని శ్రీనివాస్ అనారోగ్యంతో మ ృతి చెందాడు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సిరికొండ గంగయ్య ఇటీవల మ ృతి చెందాడు. మ ృతి చెందిన వారి ఫోటోకు పూలమాలవేసి, బాధితకుటుంబసభ్యులనుపరామర్శించి, ప్రగాఢసానుభూతితెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చిప్ప మొండయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్, పత్తిపాక మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి, నాయకంపల్లి తండా సర్పంచ్ శేనేని రవి, మల్లాపూర్ సర్పంచ్ మందశ్రీనివాస్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులుఆవుల వేణు, శ్రీనివాస్, ఎగ్గెల.స్వామి, నవనందుల వెంకటేష్, పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**జమ్మికుంట, డిసెంబర్31 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన కందుల వెంకటేష్ (42) ఇటీవల గుండెపోటు తో మ ృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన మ ృతుడు వెంకటేష్ వ ృత్తి రీత్యా తోపుడు బండి పై టిఫిన్ సెంటర్ నిర్వహణ చేస్తూ కుటుంబ పోషణ చేస్తూ జీవనం కొనసాగించగా కుటుంబ పెద్దను కుటుంబ సభ్యులు కోల్పోయారు.. విషయం తెలుసుకున్న కొత్తపల్లి లో టిఫిన్ సెంటర్ నడిపే మిత్రులు శ్రీభక్తాంజనేయ స్వామి టీ టిఫిన్ సెంటర్ అసోసియేషన్ తరుపున 10వేల నగదు రూపాయలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తమ మనవతను చాటుకున్నారు.. ఆ కుటుంబానికి సాధ్యమైనంత వరకు అండగా నిలుస్తామని కుటింబానికి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో శ్రీ భక్తాంజనేయ స్వామి టీ టిఫిన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు కూరపాటి సాయిక ృషౌ అసోసియేషన్ సభ్యులు ఏ. ప్రభాకర్, డి.మొగిలి, సదానందం, రాజమల్లు, రమేష్, వెంకన్న, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆనారోగ్యంతో యువకుడి మృతిచందాలతో అంత్యక్రియలు

**కన్నీటి పర్వంతమైన కుటుంబ సభ్యులు**



**కోనరావుపేట:డిసెంబర్.31(ప్రజా జ్యోతి):** పచ్చకామెర్లు, లివర్ సమస్యతో బాధపడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలంలోని మామిడిపల్లిలో చోటుచేసుకుంది. గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బూర్గుల సత్తవ్వ, దేవరావు దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. వీరిది రెక్కాడితే గాని డొక్కాడని కూలీ కుటుంబం. కాగా వీరి చిన్న కుమారుడైన బూర్గుల నరేందర్ (28) వేములవాడలోని ఓ ప్రైవేటు దవాఖనలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని కొనసాగిస్తున్నాడు ఇదే సమయంలో ఆరు నెలల క్రితం తను ఆనారోగ్యానికి గురి కాగా గ్రామస్తులు. దాతల నుండి చందాలను పోగు చేసి కరీంనగర్‌లోని ఓ దవాఖనలో చికిత్స చేయించారు. మరింత మెరుగైన వైద్యం చేయించడానికి చేతులో చిల్లిగవ్వ లేకపోవడం, కనీసం మందులు కొనుగోలు చేసేందుకు సైతం డబ్బులు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇదే క్రమంలో ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకు క్షీణించడంతో మంగళవారం అర్ధరాత్రి సమయన తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందాడు. దీంతో కట్టుకున్న వారితో పాటు కన్నవారిని వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్నకొడుకే మృతిచెందడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య శ్యామల, కూతురు ఆరాధ్య(6) ఉన్నారు. ఈక్రమంలో గ్రామస్తులతో పాటు దాతలు ముందుకు వచ్చి చందాలు పోగుచేసి యువకుడి అంత్యక్రియలను నిర్వహించారు. కాగా బాధిత కుటుంబాన్ని సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి, వార్డు సభ్యులు పరామర్శించి తమవంతు సాహయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అదుకోవాలని గ్రామస్తులు, వారి కులస్థులు కోరారు.

# హక్కుల సాధనే లక్ష్యంగా సంఘటితంగా ఉద్యమించాలి

**ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి**

**ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

**జనవరి 11న లక్ష మంది తో హనుమకొండ లో రాష్ట్ర స్థాయి ఓసి ల సింహగర్జన సమరభేరి**

**మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు**




**మానకొండూర్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** హక్కుల సాధనే లక్ష్యంగా బ్రాహ్మణ సంఘాలు ఓసి లందరిని కలుపుకొని సంఘటితంగా ఉద్యమించాలని మాజీ రాజ్య సభ సభ్యులు పిలుపు నిచ్చారు. మానకొండూరు మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర బ్రాహ్మణ ఆర్గనైజేశన్స్ ఫర్ సోషల్ సర్వీసెస్ రాష్ట్ర జిల్లాల నాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు బసవరాజు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్ తో జనవరి 11న వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా ఓసి ల సింహగర్జన సమరభేరికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులు, ఇతర ఓసి సామాజిక వర్గీయులందరూ తరలి రావాలని సమావేశం లో తీర్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఏర్పడ్డ 10 శాతం ఈడబ్లూఎస్ రిజర్వేషన్ల పై స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని దుష్ట శక్తులు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ చేస్తున్న అసత్య ప్రచారాలను, కుట్రలను సాగమివ్వబోమని దీనిపై ప్రజలను అప్రమత్తం చెయ్యాలని ఓసి ఐకాస నాయకులకు రామారావు, ఐకాస నాయకులు పిలుపునిచ్చారు.ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏండ్ల కాలపరిమితిని కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓసి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఆ వర్గాల వారితోనే వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ అర్హత పరీక్ష మార్కులను ఈడబ్ల్యూస్ వర్గాలకు 90 నుంచి 70 మార్కులకు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందు కోసం జనవరి నెల 11న సాయంత్రం 3 గంటలకు హన్మకొండ లోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో రాష్ట్ర ఓసి జేఏసీ ఆధ్వర్యంలో లో లక్ష మందితో నిర్వహించతలపెట్టిన ఓసి ల సింహగర్జన భారీ బహిరంగ సభకు ఓసి వర్గీయులందరూ రాజకీయాల కతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను సమావేశంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీశ్ బాబు, జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు జీ వీ రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్యే సతీశ్ బాబు, బ్రాహ్మణ సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు విష్ణుదాసుల గోపాల్ రావు, దీపక్ బాబు, కొత్తకొండ రవీందర్ రావు, గౌతం శర్మ, మనోహర్ శర్మ, రఘురామాచర్యులు, కలకుంట్ల శేషాచార్యులు, ఆంజనేయ శర్మ, రంగారావు ల తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున బ్రాహ్మణ సామాజిక వర్గీయులు హాజరైనారు.

# పంట పొలంలో రైతు మృతి





**కోనరావుపేట:డిసెంబర్:31(ప్రజా జ్యోతి):** ద్విచక్ర వాహనంపై వరినారును సంచులలో తరలిస్తుండగా ప్రమాదవశాత్తు పంట పొలంలో పడిపోయి అక్కడిక్కడే రైతు మృతిచెందిన ఘటన కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నేవూరి దేవయ్య (68) అనే రైతు తనకు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో తన పొలంలో వరినాట్లు వేసేందుకు వరినారును సంచులలో నింపుకోని తన ద్విచక్ర వాహనంపై మరోచోటుకు తరలిస్తున్నాడు. ఇదే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పంట పొలంలోకి దూసుకు వెళ్లగా దీంతో దేవయ్య పొలంలో కూరుకుపోగా పైనుండి నారుసంచులు, ద్విచక్ర వాహనం పడిపోయింది. ఎటులేవలేక ఊపిరిడక పోవడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. అటుగా వెళ్లిన స్థానికులు చూసి చుట్టూ పక్కల వారికి సమాచారం అందించగా అక్కడి వెళ్లి చూసేసరికి అప్పటికే విగతాజీవిగా మారాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య అనసూయ, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చికోడు గ్రామంలో గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**ముస్తాబాద్, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** చికోడు గ్రామంలో పశువైద్య అధికారి డాక్టర్ నిఖిల ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందుల బుధవారం రోజున పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలోని పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ నిఖిల తెలిపారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితే రైతులకు, గొర్రెల కాపరులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, ఉప సర్పంచ్ రంజిత్, వార్డు మెంబర్లు పాల్గొని పశువైద్య శాఖ చేపడుతున్న సేవలను అభినందించారు. గ్రామంలో పశువుల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. అలాగే పశు వైద్య సిబ్బంది సుజాత, విజయ్, గోపాలమిత్ర భాస్కర్ పాల్గొని మందుల పంపిణీని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతురాలి కుటుంబానికి చేయూత

**కొడిమ్యాల,డిసెంబర్ 31,(ప్రజాజ్యోతి):** మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రేండ్ల రమ్య అనే యువతీ కొద్ది రోజుల క్రితం మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ సామంతుల గంగవ్వ,ఉపసర్పంచ్ గుండు రాజ్ కుమార్ పరామర్శించి 25 కిలోల బియ్యం,రెండు వేల రూపాయల నగదును అందజేశారు.కొలపురం రమేష్,గుండు అఖిల్,సంతోష్,నరకట్ల మల్లయ్య పాల్గొన్నారు.



# ఏపి డిప్యూటీ సిఎం కొండగట్టు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక దృష్టి

- అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మల్యాల,డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనవరి 3న కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు పరిశీలించారు.డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.అనంతరం హెలిప్యాడ్, శిలాఫలకం మరియు గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఆలయ ఈవో, డీఎస్పీ తో పాటు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు ప్రైట్ లీగ్‌లో అరుణోదయ విద్యార్థుల సంచలన విజయం

- ఫైనల్‌కు దూసుకెళ్లిన కోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాల జట్టు



**కోరుట్ల,డిసెంబర్ 31 ప్రజాజ్యోతి:** కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ మైదానంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక ఈనాడు ప్రైట్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో కోరుట్లకు చెందిన అరుణోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఫైనల్‌కు చేరుకోవడం గర్వకారణంగా నిలిచింది.ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన కీలక మ్యాచ్‌లలో అరుణోదయ డిగ్రీ కళాశాల జట్టు, ముందుగా వివేకానంద డిగ్రీ కళాశాల, కరీంనగర్ జట్టును పై విజయం సాధించింది. అనంతరం జరిగిన మరో ఉత్కంఠభరిత పోరులో శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీస్, కరీంనగర్ జట్టుపై ఆధిపత్యం చెలాయించి ఘన విజయం నమోదు చేసింది. ఈ వరుస విజయాలతో అరుణోదయ జట్టు ఫైనల్‌కు చేరుకొని టోర్నమెంట్‌లో తమ సత్తాను చాటింది.మైదానంలో విద్యార్థులు చూపిన సమన్వయం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చివరి వరకు పోరాడిన తీరుతో అరుణోదయ జట్టు ప్రతి క్రీడాభిమానిని మంత్రముగ్ధులను చేసింది. ఈ విజయం కేవలం ఒక మ్యాచ్ గెలుపే కాకుండా కోరుట్ల విద్యార్థుల ప్రతిభకు ప్రతీకగా నిలిచిందని క్రీడా నిపుణులు ప్రశంసించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో ఆనందకరమని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా వారు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రిన్సిపాల్ నవీన్ విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, ఫైనల్‌లో కూడా అదే ఉత్సాహంతో ఆడి విజయం సాధించాలని ఆకాంక్షించారు.అరుణోదయ డిగ్రీ కళాశాల ఫైనల్‌కు చేరుకోవడంతో కోరుట్లలో క్రీడాభిమానుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

# బొమ్మకంటి సారమ్మ కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన కంది కృష్ణ చైతన్య రెడ్డి

ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం వితరణ



**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మరియు గ్రామ సర్పంచ్ కంది శ్వేత క ృష? చైతన్య రెడ్డి బుధవారం మ ృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు.స్థానిక నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లిన క ృష చైతన్య రెడ్డి, మ ృతురాలి కుమారులు రాజు, మల్లయ్య, సాంబయ్య, ఐలయ్యలను ఓదార్చారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బార్ల దేవదాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మేట సాంబయ్య, మాజీ డైరెక్టర్ జంగిలి రాజు, ప్రభాకర్, యాకుబ్, పాణి, రాజేందర్, కనకరాజు, ఉప్పలయ్య, మధు, శ్రీను, సామ్యూల్, లక్ష్మణ్, నర్సయ్య, సాగర్, నవీన్, పవన్, లింగమూర్తి, పోషయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నక్ష డిజిటల్ సర్వేను వేగవంతం చేయాలి



**వర్ధన్నపేట డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నక్ష డిజిటల్ సర్వేను అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం తహసిల్దార్ విజయసాగర్, మున్సిపల్ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. భూసరిహద్దులు, ఆస్తి వివరాలు ఖచ్చితంగా నమోదు చేసి పారదర్శకత సాధించాలని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 31 :** గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్ అన్నారు. బుధవారం ఆమె ఆసుపత్రిని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చే రోగులకు నిరంతరం వైద్యం అందేలా చూడాలన్నారు. సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి , గౌతమ్,ఆయుష్ డాక్టర్‌గీత,సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్స్, టెక్నిషన్,పంచాయతీ కార్యదర్శి హేమంత్ గౌడ్ దారకొండ నాగరాజు, పెరక మనోహర్, కారోబార్ వేణు లు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా

కాల్ నాయక్ తండ సర్పంచ్

**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం కాల్ నాయక్ తండా గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ కాల్ నాయక్ తండ ఫీల్డ్ అసిస్టెంట్ జంపాల రాజయ్యపై సర్పంచ్ మరియు గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.గత మూడు సంవత్సరాలుగా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదని, కనీసం నర్సరీ పనులను కూడా ఫీల్డ్ అసిస్టెంట్ పట్టించుకోవడం లేదని నిన్న నిర్వహించిన గ్రామసభలో ప్రజలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ అసలు గ్రామంలో అడుగుపెట్టి చాలా కాలం అవుతోందని, దీనివల్ల కూలీలు ఉపాధి కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామసభలో తీసుకున్న నిర?యం మేరకు, గ్రామ ప్రజలు మరియు పాలకవర్గం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచ్ బుధవారం ఎంపీడీవోకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాజయ్యను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ఆయన స్థానంలో గ్రామానికి చెందిన అర్హుడైన వ్యక్తిని నియమించి ఉపాధి పనులు సాఫీగా జరిగేలా చూడాలని కోరారు.

# అట్టహాసంగా ఉప సర్పంచ్ బండి హరీష్ జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామ ఉప సర్పంచ్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు బండి హరీష్ జన్మదిన వేడుకలు బుధవారం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అమీనాబాద్ యూపీఎస్ పాఠశాల విద్యార్థులు మరియు అంగన్‌వాడీ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజును జరుపుకున్నారు. అనంతరం చిన్నారులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ధారా రంజీత్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ పాల్గొని హరీష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, వార్డు సభ్యులు దయ్యాల రాజు, మురహరి శంకర్, అలాగే నాయకులు ఊరుగొండ కుమారస్వామి, అమ్ము చిరంజీవి, బండి దిలీప్, ఊరుగొండ సంపత్, షేక్ ఇమామ్, గోనే రాజన్న, మరాఠీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.